# ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

కర్నూలు

నంద్యాల


# పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్**

ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించడంతో పాటు ఎన్నికల విధుల పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పోలీసు అధికారులకు సూచించారు. శనివారం కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాళ్లలో సాధారణ ఎన్నికల నిర్వహణ, భద్రతా చర్యలపై స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా, అదనపు డిజి (లా అండ్ ఆర్డర్) శంఖబ్రత బాగ్చి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సజన, పోలీసు పరిశీలకులు ఉమేష్ కుమార్, జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియా, ఎన్నికల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు, పోలీసు పరిశీలకులు హిమాన్షు శంకర్ త్రివేది, కర్నూలు రేంజి డిఐజి సిహెచ్. విజయా రావు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ మంచి దేశం, మంచి భవిష్యత్తు, మంచి సమాజం ఏర్పడాలన్న ఉద్దేశ్యంతో ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పోలీసులు తమ పని తాము చేయాలని సూచించారు..విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడవద్దని, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజున ఇవిఎం యంత్రాలను తరలించే వాహనాలు మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా స్ట్రాంగ్ రూమ్ కే చేరాలన్నారు. పైలెట్ కాన్వాయ్ వెనుక రివర్స్ వార్త 3లో

నంద్యాల కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా, పాల్గొన్న అదనపు డిజి శంఖబ్రత బాగ్చి

కర్నూలు కలెక్టరేట్‌లో పాల్గొన్న కలెక్టర్ సృజన తదితరులు

# వడదెబ్బతో వృద్ధురాలు మృతి

**ప్రజాశక్తి - కొత్తపల్లి**

శేషమ్మ (ఫైల్)

వడ దెబ్బతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని దుద్యాల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన గురువగళ్ల శేషమ్మ(95) శుక్రవారం మధ్యాహ్నం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె రేకుల షెడ్డులో ఉండడంతో వేడిమి ఎక్కువై శనివారం కోలుకోలేక మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలిసిన వైసిపి మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, నాయకులు రమణారెడ్డి, సామిరెడ్డి, ముర్తుజావలి, ఉస్మాన్ తదితరులు ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

- పాణ్యం సిపిఎం అభ్యర్థి డి గౌస్‌దేశాయ్ - సిపిఎం అభ్యర్థికి అడుగడుగునా నీరాజనం

ప్రచారం నిర్వహిస్తున్న పాణ్యం సిపిఎం అభ్యర్థి డి గౌస్‌దేశాయ్

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ఓర్వకల్‌లో పరిశ్రమలను ఏర్పాటుచేసి వెంటనే స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగరంలోని బిటిఆర్ నగర్, అరుంధతీనగర్, ధనలక్ష్మీనగర్, టెలికంనగర్, మాధవీనగర్, ప్రాంతాల్లో సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు స్థానికులు ఆయనకు వార్త 3లో

# భారీగా మద్యం పట్టివేత

- ఇద్దరు అరెస్టు : ఎస్‌పి రఘువీర్ రెడ్డి

**ప్రజాశక్తి - మహానంది**

అక్రమంగా భారీగా తరలిస్తున్న రూ. 54 లక్షల విలువ గల మద్యంను పట్టుకున్నామని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. మహారాష్ట్రకు చెందిన జితేంద్ర రాజ్ కుమార్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజేష్ మీనాలు ఎన్‌డిపిఎల్ మద్యంను గోవా నుండి విజయవాడకు ట్రక్‌లో రవాణా చేస్తుండగా గాజులపల్లి చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం నంద్యాల రూరల్ సీఐ. ఎస్.శివకుమార్ రెడ్డి, మహానంది ఎస్సై

మాట్లాడుతున్న ఎస్‌పి రఘువీర్ రెడ్డి

జి.నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి పట్టుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి రవీంద్ర నాథ్ రెడ్డి, నంద్యాల రూరల్ సీఐ ఎస్.శివకుమార్, మహానంది పోలీసులు, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల తిష్ట

- పాణ్యం నియోజకవర్గ అభివృద్ధి పట్టని పాలకులు - ఏళ్లుగా పాతుకుపోయిన సమస్యలు

కల్తీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు (ఫైల్)

**ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి**

**పాణ్యం నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయి. ఏళ్లుగా పాలకులు అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో సమస్యలు పాతుకు పోయాయి. పాలకుల నిర్లక్షంతో ప్రజలకు సమస్యలు తప్పడం లేదు...**

రెండు జిల్లాల్లో ఉన్న పాణ్యం నియోజకవర్గం అభివృద్ధికి నోచడం లేదు. పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయి. కల్లూరు మండలంలో మంచినీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. చిన్నరాయునితిప్ప రిజర్వాయర్ పూర్తయినా కాలువలు లేవు. ఎల్ఎల్‌సి నీటిని గాజులదిన్నె ద్వారా నింపాలని అనుకున్నా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాలువలు కూడా పూర్తి కావడం లేదు. హంద్రీ నది పరివాహక ప్రాంతమైన తొగర్చేడు దగ్గర రిజర్వాయర్ నిర్మిస్తే తాగునీటి సమస్య, సాగునీటి సమస్య పరిష్కరించవచ్చు. ఉలిందకొండ చెరువును హంద్రీనీవా సుజల స్రవంతి నీటి ద్వారా నింపితే వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. ఉలిందకొండ చెరువును నింపితే బొల్లవరం, బస్తిపాడుకు సాగునీరు, లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడుకు గ్రామాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చు. తుంగభద్ర పైపులు లీక్‌కావడం వల్ల లక్ష్మీపురానికి కలుషిత నీరు వస్తున్నాయి. గతంలోనూ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేస్తామన్నా పరిశ్రమల జాడ లేదు. దీంతో స్థానికులకు ఉపాధి లేకుండా పోయింది. పరిశ్రమల ఏర్పాటు పేరుతో ఎపిఐఐసి భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. హంద్రీ నది పక్కనే ఉన్న ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు కరువయ్యాయి. స్టీల్ పరిశ్రమ పేరుతో 20వేల ఎకరాలకు పైగా భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. వ్యవసాయ భూములను తీసుకోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఉయ్యాలవాడలో గ్రీన్‌కో సోలార్ పరిశ్రమ పేరుతో 2వేల ఎకరాలను తీసుకున్నారు. దాంతో పశువులకు మేత లేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ఊరు ఖాళీ చేయాల్సిన దుస్థితి తలెత్తింది. విద్యుత్ తీసుకుపోవడానికి కోడుమూరు వరకూ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సాగునీటి బోర్లు వేసు కోవడానికి ఇబ్బందులు వార్త 3లో

# జిల్లాలో 100 శాతం వెబ్ కాస్టింగ్ అమలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్ అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన ఆదేశించారు. శనివారం రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 6,7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు నిర్వహిస్తున్నామనే విషయాన్ని వివిధ వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో పాటు బల్క్ ఎస్ఎంఎస్ రూపంలో అన్ని రకాల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బందికి పంపించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది అందరూ తమ ఓటు హక్కు కలిగి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారైతే వారు పని చేస్తున్న నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలోనే ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియచేయాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ల ఫోటోలు, ప్లాన్స్‌ను తనకు పంపాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు ఏ కౌంటర్ ఎక్కడుందనే వివరాలు తెలియచేసే విధంగా సైన్ బోర్డులను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్, హోం ఓటింగ్ ద్వారా వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను ఏ రోజుకు ఆ రోజు అభ్యర్థి, రాజకీయ పార్టీల సమక్షంలో సాయంత్రం 6.30 గంటలకు లోకల్ ట్రెజరీలో డిపాజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ ఈ రోజు అభ్యర్థుల సమక్షంలో నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపుతామన్నారు. అందుకు సంబంధించిన కమిషనింగ్ రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలన్నారు. ఓటర్ స్లిప్ పంపిణీ వేగవంతం చేయాలని, మే 7వ తేది నాటికి పంపిణీ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

## కూచిపూడి తెలుగువారి సంస్కృతికి ప్రతిరూపం

ప్రజాశక్తి-కర్నూలు కల్చర్

సంప్రదాయాలకు కూచిపూడి నృత్యం ప్రతిరూపమని కేంద్ర నాటక సంగీత అకాడమీ సభ్యులు కూచిపూడి కూచిపూడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. శనివారం రాత్రి టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి శిక్షణ ముగింపు సమావేశం జరిగింది ఈ సందర్భంగా భవాని దుర్గ, డాక్టర్ వసంత కుమార్ అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కార్యదర్శి మహ్మద్‌మియ్యా, నిర్వాహకులు తేజేశ్వర్, రోహిత్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఐదు రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న కళాకారులు కూచిపూడి నత్య ప్రదర్శనలను చేశారు. అనంతరం కేరళకు చెందిన కళాకారులు మలయాళంకు చెందిన నత్యాన్ని అందరూ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో టిజివి కళాక్షేత్రం తరపున నగదు బహుమతిని అందజేశారు. డాక్టర్ రామలింగ శాస్త్రి, వసంత కిరణ్ తదితరులను సత్కరించారు.

నోడల్ అధికారికి సమస్యను వివరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

## పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఇంకా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోలేనటువంటి ఉద్యోగులు ఉపాధ్యాయులకు మరోసారి అవకాశం కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి నోడల్ అధికారిని విన్నవించారు. శనివారం పోస్టల్ బ్యాలెట్ మోడల్ అధికారి అయిన డిఆర్‌డిఎ పిడి సలీం బాషను యుటిఎఫ్ జిల్లా ప్రతినిధి బృందం కలిసింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటీతో పాటు జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు జిల్లా నాయకులు సోమన్న కాంతారావు మారెప్పలు ఉన్నారు. 6,7,8 తేదీలలో మూడు రోజులలో ఏదో ఒక రోజు పోస్టల్ బ్యాలెట్ వేయడానికి అవకాశం ఉందన్నారు. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు వారు పనిచేసే నియోజకవర్గంలో ఓటువేయడానికి అవకాశం కల్పించారన్నారు.

మద్దికెరలో ప్రచారం చేస్తున్న సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య

ప్రజాశక్తి-మద్దికేర

పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఇండియా కూటమి అభ్యర్థి రామచంద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన మద్దికేరలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నిరంకుశ పాలన అవలంబిస్తున్నారన్నారు. దేశంలో బిజెపి, వైసిపి, చేస్తున్న అవినీతి అక్రమాలను, ప్రజలు గమనించి వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు పరిశ్రమలు తాగు,సాగునీటి ప్రాజెక్టులు, పలు రకాల అభివృద్ధి జరుగాలంటే ఇండియా వేదిక అధికారంలోకి రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ, మండల కార్యదర్శి నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి రవికుమార్, సిఐటియు మండల కార్యదర్శి బురుజుల రాముడు, సీనియర్ నాయకులు వల్లిబాష, కోదండ హనుమన్న పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప క్వార్టర్స్ మరమ్మతులు చేయించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాణ్యం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే పాణ్యం అసెంబ్లీకి సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయిని, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జె. లక్ష్మీ నరసింహ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ రాజీవ్ గృహకల్పలో అన్ని బ్లాకులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రాజీవ్ గృహకల్ప క్వార్టర్స్ మరమ్మతులు చేయించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. క్వార్టర్స్‌లో ప్రతి బ్లాక్ పైన నిర్మించిన నీళ్ల ట్యాంకులు శుభ్రం చేయక, నీళ్ల పాచి పట్టి తాగటానికి ఇబ్బందికరంగా ఉన్నాయని, ట్యాంకులను శుభ్రం చేయించాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేశారు. అక్కడ ప్రజలు ఏ చిన్న వస్తువు కొనాలన్నా కర్నూలుకి రావాల్సి ఉంటుందని, కావున అక్కడే రైతు బజార్ ఏర్పాటు చేసి అన్ని సరుకులు దొరికేటట్టు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడుకోవడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌టిసిఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని రాజీవ్ గృహకల్ప ప్రజలు కోరుతున్నారు. గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే పాణ్యం అసెంబ్లీకి సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయిని, నంద్యాల పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌కు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. రాజీవ్ గృహకల్ప ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, ఆవాజ్ కర్నూలు నగర కార్యదర్శి షరీఫ్, కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్, నాయకులు సత్యం, సిపిఎం కార్యకర్తలు జమ్మన్న, ఈరన్న, నాగరాజు, గోపి, మన్నెంకొండ, రాజు, శివన్న పాల్గొన్నారు.

36వ వార్డు రాజీవ్‌గృహకల్పలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు గోవిందు

## వైసిపికి నూర్‌బాష దూదేకుల,పింజరి సంఘం మద్దతు

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

కర్నూలు నియోజకవర్గ వైసిపి కార్యాలయం నందు నూర్‌బాష్/ దూదేకుల పింజరి సంఘం వారు శనివారం కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎ.ఎం.డి ఇంతియాజ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అహ్మద్ అలీ ఖాన్ సమక్షంలో పూర్తి మద్దతు తెలిపారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటివి నూర్ బాష్ దూదేకుల పింజరి సంఘాలకు గౌరవం ఇచ్చి వారికి ప్రత్యేక స్థానాన్ని కల్పించిన జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలియజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వేయించి మరల మన జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు పి.షాషావలి, కర్నూలు కార్పొరేషన్ 1వవార్డు కార్పొరేటర్, ఓ.రసూల్ సాహెబ్, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్, షేక్ సలీం, వైసిపి కోస్తాంధ్ర కన్వీనర్, డాక్టర్ డి. మస్తానమ్మ, రాయలసీమ కన్వీనర్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, పి. మూర్తుజ బీ, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డి. ఖాసీమ్ పీరా, దూదేకుల సంఘం డైరెక్టర్, కర్నూలు నియోజకవర్గ దూదేకులనాయకులు డి.గోకారి సాహెబ్, పి. ఖాజా, ఎస్‌వివలి, కె. అర్షద్‌అయ్యుబ్, పి.మహమ్మద్ ఫారూఖ్, దూదేకుల ఖాజా హుస్సేన్ సాహెబ్,పి. మాబాషా, స్థానిక నియోజకవర్గ దూదేకుల ప్రజలు పాల్గొన్నారు.

ఇంతియాజ్‌కు మద్దతు తెలిపేందుకు వచ్చిన నాయకులు

# చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని పోలకల్ – ముడుమాల గ్రామం మధ్య అధికారులు బిటి రోడ్డు వేశారు. కానీ బిటి రోడ్డుకు ప్రక్కలకు నాణ్యత లేని ఎర్రమట్టి, రాళ్లతో కూడినది వేయడం వలన వాహనాలు సజావుగా వెళ్లేందుకు వీలుగా లేకుండా పోయింది. ఇక్కడే పర్యవేక్షణ చేయాల్సిన ఆర్ అండ్ బీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఫలితంగా వాహనదారులు, వాహన చోదకులు రాళ్ళ మట్టి రోడ్డులో వెళ్తున్నపుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దిగితే చాలు సుమారు 5 కిలోమీటర్లు మేర రాళ్ళ మట్టి నాణ్యత లేదని పట్టించుకోక పోవడంలో అంతర్యమేమిటని పలువురు వాపోతున్నారు.


FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **SHAIK JELANI BASHA**
S/o (Late) SHAIK HUSSAIN PEERAN, Aged 49 Years, resident of Flat.No.103-1, Laxmi Regency, Near Srinivasa Theater, Old Edgah, Kallur, Kurnool Town Kurnool District, A.P.
Political Party : INDIAN NATIONAL CONGRESS
Name of the Election : GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH
Name of the Constituency : 137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.

I, SHAIK JELANI BASHA a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| (a) | (b) | (c) |
|---|---|---|
| FIR No. with name and address of Police Station concerned | Case No. with Name of the Court | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section....... of IPC, etc.) |
| FIR No.164/2021 of Kurnool IV Town PS, Knl | C.C No.205/2023 of Judicial I class Magistrate, Kurnool | 420,406,188 r/w 34 IPC |
| FIR No.167/2021 of Kurnool IV Town PS, Knl | CC No.4696/2022 of Judicial I class Magistrate, Kurnool | Sec.304-A IPC |
| FIR No.94/2024 of Kurnool IV Town PS, Knl | New case CC No. pending of Judicial I class Magistrate, Kurnool | Sec. 420,409, 467, 471, r/w 34 IPC |

Sd/- SHAIK JELANI BASHA
137-KURNOOL ASSEMBLY CONSTITUENCY.

# సమస్యల తిష్ట

**మొదటి పేజీ తరువాయి..** తలెత్తుతున్నాయి. భూముల ధరలు కూడా పడిపోయాయి. ఉపాధినిచ్చే పరిశ్రమలు రావడం లేదు.

పాణ్యం మండలం పిన్నాపురంలో పవన, సోలార్ పేరుతో గ్రీన్‌కో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. పేదలు దగ్గర భూములు తీసుకుని పట్టాలు లేవనే పేరుతో వారికి పరిహారం ఇవ్వడం లేదు. కొండజూటూరు వద్ద నానో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తే గ్రామస్థులు అడ్డుకోవడం, పోరాటాల వల్ల వెనక్కి తగ్గారు. గోరుకల్లు వద్ద 12 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించారు. ప్రస్తుతం 3 టిఎంసిల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి నీళ్లు ఇళ్లలోనికి బుగ్గలుగా రావడంతో ఇళ్లు దెబ్బతింటున్నాయి. పాణ్యం, ఓర్వకల్లు మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు రైతులను నిండా ముంచుతున్నాయి.

గడివేముల మండలంలో గతంలో గని, పైసోముల ప్రాంతాల్లో సోలార్ కోసం భూములను లాక్కున్నారు. పరిహారం ఇవ్వడం లేదు. సోలార్ బాధితులకు పరిహారం ఇవ్వాలని సిపిఎం అగ్రనాయకులు ప్రకాష్‌కరత్, బివి రాఘవులు, పి మధు, ఎంఎ గఫూర్ పోరాటం చేసేందుకు వస్తే వారిపై 42 కేసులు నమోదు చేశారు. తెలుగు గంగ పక్కనే ఉన్నా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించలేదు. మారుమూల గ్రామాలకు రోడ్లు లేక వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయకపోగా పేదల భూములు లాక్కున్నారన్న ఆరోపణలు వెల్లువెతున్నాయి.

**సిపిఎంగా పోరాటాలు**

పాణ్యం నియోజకవర్గంలో అనేక పోరాటాలు నిర్వహించారు. పాణ్యం మండలం పిన్నాపురంలో పవన, సోలార్ పేరుతో గ్రీన్‌కో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. పేదలు దగ్గర భూములు తీసుకుని పట్టాలు లేవనే పేరుతో వారికి పరిహారం ఇవ్వడం లేదు.

కొండజూటూరు వద్ద నానో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తే గ్రామస్థులు అడ్డుకోవడం, పోరాటాల వల్ల వెనక్కి తగ్గారు. గడివేముల మండలంలో గతంలో గని, పేరుసోముల ప్రాంతాల్లో సోలార్ కోసం భూములను లాక్కున్నారు. పరిహారం ఇవ్వడం లేదు. సోలార్ బాధితులకు పరిహారం ఇవ్వాలని సిపిఎం అగ్రనాయకులు ప్రకాష్ కరత్, బివి రాఘవులు, పి మధు, ఎంఎ గఫూర్ పోరాటం చేసేందుకు వస్తే వారిపై 42 కేసులు నమోదు చేశారు. చెన్నై, సూరత్ భూ నిర్వాసితుల కోసం తీవ్ర పోరాటం చేశారు. పాణ్యం నుంచి కల్లూరు మండలం పెద్దపాడు వరకూ 150 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. కల్లూరు మండలంలో భూములు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన సమయంలో తీవ్ర ఆందోళనలు చేపట్టారు. కల్లూరు ఐటిసి వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని ఆందోళనలు చేశారు. కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీలో 40 వేల జనాభా ఉండగా స్మశానం లేదు. ఈ సమస్యను పరిష్కరించాలని, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని పోరాటం నిర్వహించారు.

భూనిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని ధర్నా చేస్తున్న నాయకులు, బాధితులు

# పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**మొదటి పేజీ తరువాయి..** కెమెరా ఉండాలని, అందులో ఇవిఎం యంత్రాలను తరలించే వాహనాల దృశ్యాలు పూర్తిగా రికార్డ్ అయ్యేలా చూడాలన్నారు. ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో ఎటువంటి అసత్య ప్రచారాలు జరగకుండా వెనువెంటనే పరిష్కరించాలన్నారు. హోమ్ ఓటింగ్, పిడబ్ల్యుడి ఓటర్లకు వినియోగించుకునే ఓటు హక్కు గురించి రాజకీయ పార్టీలకు షెడ్యూల్ ఇచ్చి వారి నుంచి అక్నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు వినియోగించే ఇవిఎంలు, శిక్షణ కార్యక్రమానికి వినియోగించే ఇవిఎంలను ప్రత్యేకంగా ఉంచాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఏ విధంగా స్పందించాలనే అంశంపై టెస్ట్‌కాల్ నిర్వహించాలన్నారు. జిల్లాకు కేటాయించిన అబ్జర్వర్లు పోలింగ్ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎస్పి జిల్లాలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పిలు నాగరాజు, కె.ప్రవీణ్ కుమార్, ఎస్‌డిపిఒలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి..** అనేక సమస్యలను విన్నవించుకున్నారు. అయన ప్రచారానికి అడుగడుగునా నీరాజనం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలు ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు తాగునీరు ,డ్రైనేజీ కాల్వలు వంటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. కనీసం ఈ సౌకర్యాలను ప్రజాప్రతినిధులు కల్పించలేక పోయారన్నారు. రాబోయే రోజుల్లో ఈ సౌకర్యాల కల్పనకు అన్ని విధాలుగా పోరాటం చేస్తామన్నారు. ఈ నియోజిక వర్గంలో ఎక్కడ చూసిన నిరుద్యోగులు అత్యధికంగా ఉన్నా రన్నారు. వీరందరికి ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన పాలకులు కనీసం పట్టించుకోలేదన్నారు. తనను అసెంబ్లీకి పంపిస్తే తప్పనిసరిగా ఇక్కడ ఓర్వకల్‌లో వేలాది ఎకరాల్లో పరిశ్రమల హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని పేర్కొన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో తనకు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి లక్ష్మినర్సింహ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, జిల్లా నాయకులు ఎండి.ఆనంద్ బాబు, ఎం విజయ్, నగర నాయకులు నర్సింహులు, మహమూద్, కుమార్, రంగస్వామి, దాసు, నాయుడు, మహిళా నాయకులు వేణమ్మ, ఖమ్రూన్‌బీతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఆర్థర్‌ను గెలిపించాలి : సిపిఎం

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

నీతి నిజాయతీపరుడైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగురు ఆర్థర్ హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు కోరారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం, ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత, కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి ఆర్థర్ అన్నారు. సిపిఎం కార్యకర్తలంతా ఆయన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షరీఫ్, సిపిఎం నాయకులు స్వామన్న, బేస్తరాజు, నాగన్న ,వెంకటేశ్వర్లు, రాము, నరసింహ, వెంకటరమణ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నందికొట్కూరు మండలం దామగట్ల, బొల్లారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, వేల్పుల అనిల్ కుమార్, సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, కొంగర వెంకటేశ్వర్లు, నాగేంద్ర తదితరులు కలిసి ఉపాధి కూలీలతో మాట్లాడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ప్రచారం నిర్వహిస్తున్న కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్

## వైసిపి అభ్యర్థులను గెలిపించాలి : ఎంఎ రషీద్

**ప్రజాశక్తి - ఆత్మకూర్ :** వైసిపి శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణంలోని 13వ వార్డు 69వ బూత్ పరిధిలో ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మోమిన్ వహీద్, కుదూస్, వార్డ్ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

బేతంచెర్ల పట్టణం దుర్గాపేట కాలనీకి చెందిన ముద్దవరం వెంకటేశ్వర్లు, లక్ష్మీ గారి మద్దిలేటి, లక్ష్మీ గారి మధు, వెంకటేశ్వరమ్మ, రామలక్ష్మి, ఆదిలక్ష్మి ,మద్దమ్మ ,నాగలక్ష్మి, మద్దిలేటి స్వామి , పుల్లయ్య, సాలయ్య, శేఖర్‌తో పాటు దాదాపు 20 కుటుంబాలు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుండి వైసీపీలోకి శనివారం చేరారు. వారికి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానాల పుల్లయ్య, బచ్చల బాల శేఖర్, భాస్కర్, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## మాది రెచ్చగొట్టే సంస్కృతి కాదు

### - ప్రజలకు సేవ చేసే గుణం ఉండాలి : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - చాగలమర్రి**

ఆళ్లగడ్డ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ఆలోచనే కానీ మీసాలు తిప్పి, తొడలు కొట్టి రెచ్చగొట్టే ప్రయత్నాలు మా కుటుంబంలో లేవని, ప్రజలను ప్రేమతో అభివృద్ధి చేసి ఓట్లు అడగాలి తప్ప మీసాలు తిప్పితే ఓట్లు రాలవని, తిప్పలు తప్పవని ఆళ్లగడ్డ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని కదిరిపురం తండా, కదిరిపురం, మూడు రాళ్లపల్లె, చింతలచెరువు, పెద్ద వంగలి, చిన్న వంగలి, శెట్టివీడు, గోడిగనూరు, కొత్తపల్లె, డి వనిపెంట గ్రామాల్లో విస్తతంగా పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థులు రెచ్చగొట్టే ప్రసంగాలు మానుకోవాలని సూచించారు. వైసీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు మళ్లీ అందుతాయని, ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో భూమా కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు పత్తి నారాయణ, లక్ష్మి రెడ్డి, రాజేశ్వరి, శంకరమ్మ భాయి, సర్పంచులు బాలేశ్వర్ రెడ్డి, శ్రీ లక్ష్మీబాయి, మౌళి భాష, సంజీవ రాయుడు, బంగారు షరీఫ్, లక్ష్మి, శ్రీదేవి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## వాల్మీకుల హక్కుల కోసం అండగా ఉంటాం : టిడిపి

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

వాల్మీకుల హక్కుల కోసం టిడిపి అండగా ఉంటుందని నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల జయంత్ వెజ్ వరల్డ్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ వాల్మీకుల ఆత్మీయ సమావేశం గోవిందనాయుడు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫరూక్‌లు ముఖ్యతిథులుగా హాజరయ్యారు. బైరెడ్డి శబరి మాట్డాఉతూ నంద్యాల ఎంపీగా తనను, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు రామచంద్రరావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, వాల్మీకి సంఘ నాయకులు బోయ రామకృష్ణ, ప్రముఖ కాంట్రాక్టర్ మహేష్ నాయుడు, పివి రమణ, కాశన్న, ధనుంజయుడు, చందు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికునికి పట్టం కట్టాలి : మాండ్ర

**ప్రజాశక్తి - కొత్తపల్లి**

నందికొట్కూరు నుండి బరిలో ఉన్న వలసదారుడికి కాకుండా ప్రజలు స్థానికునికి పట్టం కట్టాలని, సంక్షేమం టిడిపితోనే సాధ్యమని పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శనివారం శివపురం, లింగాపురం, గోకవరం, ఎదురుపాడు, జడ్డువారిపల్లి గ్రామాల్లో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎత్తిపోతల పథకాల మంజూరు కోసం ప్రత్యేక కృషి చేస్తామన్నారు. శివపురం నుంచి కొలనుభారతి దేవాలయం వరకు రహదారి నిర్మాణం చేస్తామని, సంగమేశ్వరం, కొలనుభారతి ఆలయాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ ఇన్‌చార్జి బండి జయరాజు, మండల కన్వీనర్ నారపురెడ్డి, మాజీ కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, శివపురం సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.


ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : UMMADI PEDDA MUNI REDDY
S/o Ummadi Musal Reddy,
House No.3-26,
Gundla Singavaram (Village)
Owk (Mandal), Nandyal District
Andhra Pradesh
Political Party : INDEPENDENT
Name of the Election : HOUSE OF PEOPLE (LOK SABHA)
Name of the Constituency : 17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

I, UMMADI PEDDA MUNI REDDY a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

| SL. No. | Case No and Dated | Status of the Case(s) | Status of the Case(s | Sections of the concerned and No brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Crime/FIR No. 50/ 2021 II Town Police Station, Nandyal, Nandyal District in CC No. 1377/2022 | Hon'ble Judicial First Class Magistrate, Nandyal | For Trail | U/secs. 177, 182, 199, 420, 419 r/w 34 I.P.C (False information given to public servant knowingly, false statement made in declaration which us by law receivable as evidence cheating \| punishment of cheating) |

Sd/ UMMADI PEDDA MUNI EDDY
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

# కూటమి మేనిఫెస్టో అసాధ్యాల చిట్టా

**- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

**ప్రజాశక్తి - ప్యాపిలి**

కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టో ఓ అసాధ్యాల చిట్టా అని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ఆచరణలో సాధ్యమయ్యేవి కావని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మోదీ ఫొటో లేకుండానే మ్యానిఫెస్టోను విడుదల చేయడమే అందుకు నిదర్శనమన్నారు. శనివారం ప్యాపిలి మండలంలోని మునిమడుగు, అలేబాద్ తండా, అలేబాద్, గార్లదిన్నె, ఊటకొండ ప్రాంతాల్లో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ డోన్‌లో అభివృద్ధి లేదనడం, కోట్ల అభివృద్ధి గురించి మాట్లాడడం రెండూ హాస్యాస్పద మన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ బోరా మల్లి కార్జున రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పోదొడ్డి కృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలయ్య, నాగభూషన్ రెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, అనిల్, ప్రవీణ్, విగ్గు, రామసుబ్బయ్య, గోపాల్ రెడ్డి, శ్రీధర రెడ్డి, అయ్యన్న, జక్కలేరు, సురేంద్ర నాథ్, మద్దయ్య, శ్రీనివాసులు, రాంబాబు, వేణు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

# గిరిజనులకు అటవీ సంపదపై హక్కులు కల్పిస్తాం

**- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

శ్రీశైలం నియోజవర్గంలో ఉన్న గిరిజనులకు అటవీ సంపదపై హక్కులు కల్పించే విధంగా తనవంతు కృషి చేస్తానని టిడిపి శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగలూటి, బైర్లూటి, ఎస్ఎన్ తండా, వెంకటాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెంకటాపురం తదితర గ్రామాలకు సిద్ధాపురం చెరువుకు ప్రత్యేక తూమును ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తామన్నారు. వెంకటాపురం గ్రామంలోని మైనార్టీల కోసం షాది ఖానా నిర్మాణం, ఎస్సీ కమిటీ కోసం కమిటీ హాల్ చర్చి కాంపౌండ్ నిర్మాణం, చెన్నకేశవ స్వామి అడుగు అభివృద్ధి లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ గ్రామాల కింద ఉన్న వ్యవసాయదారులకు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి సాగునీరు విడుదల చేసి మూడు కారుల పండించుకునేలా తోడ్పడతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# మంచి చేసే వారికే ఓటు వేయండి

**- వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి**

**ప్రజాశక్తి - బనగానపల్లె**

ప్రజలకు మంచి చేసే వారికే ఓటు వేయాలని వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, కాటసాని మేధాశ్రీ రెడ్డిలు పేర్కొన్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ఆయన సతీమణి కాటసాని మేధా శ్రీరెడ్డిలు శనివారం పట్టణంలోని ఓల్డ్ రైస్ మిల్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కాటసాని రామిరెడ్డి మరోసారి ఎమ్మెల్యే కావాలన్నారు. కార్యక్రమంలో వైసిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జై భీమ్ పార్టీ నాయకులు వైసీపీలో చేరిక :** పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో కోవెలకుంట్ల మండలం గుల్లదుర్తి గ్రామానికి చెందిన జై భీమ్ పార్టీ నాయకులు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి మైనారిటీ నాయకుడు చిన్నబాబు (గబ్బర్ సింగ్) పాల్గొన్నారు.

వైసిపిలో చేరుతున్న జై భీమ్ పార్టీ నాయకులు

## రాష్ట్రం బాగుండాలంటే
# టిడిపిని గెలిపించాలి

**- బిసి.క్షీరా రెడ్డి, బిసి.మనోరమ రెడ్డి**

**ప్రజాశక్తి - అవుకు**

రాష్ట్రం బాగుండాలంటే టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిసి క్షీరా రెడ్డి, బీసీ మనోరమరెడ్డి అన్నారు. శనివారం అవుకు పట్టణంలోని తెలుగు వీధి, ఎస్సీ కాలనీ, బుగ్గ వీధి, ముస్లిం వీధి కాలనీలలో బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపు కోసం ఆయన కోడలు క్షీరారెడ్డి, కూతురు మనోరమరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్ రెడ్డి, నాయకులు మోట్ల రామిరెడ్డి, బిసి మౌర్య నాథ్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీగా బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**సంజామల :** ఎన్నికల్లో టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రజలను కోరారు. సంజామల మండలం పేరుసోమల, గిద్దలూరు, లింగందిన్నె గ్రామాలలో నాయకులు వెంకటరాముడు మాదిగ, శివ నారాయణ మాదిగ, దస్తగిరి మాదిగ, విజయ్ మాదిగ, శ్రీను మాదిగలు కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించి టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

అవుకులో ప్రచారం నిర్వహిస్తున్న క్షీరా రెడ్డి, మనోరమారెడ్డి

# 6 నుంచి పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్

**- మూడు రోజుల పాటు నిర్వహణ - నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు**

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

**పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఈ ప్రక్రియ నిర్వహించనున్నారు. దీని కోసం నియోజకవర్గ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు...**

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల విధులు నిర్వహించనున్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. 6 నుంచి 8వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చు. ఫెసిలిటేషన్ కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 20,365 మంది దరఖాస్తు చేసుకున్నారు. అన్ని రకాల ఎన్నికల విధుల్లో ఉండే 20,365 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో ఎసెన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించిన ఉద్యోగులు 1,604 మంది, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 3,281 మంది, పిఒలు, ఎపిఒలు, ఒపిఒలు, పోలీసులు తదితర ఎన్నికల సిబ్బంది 15,480 మంది ఉన్నారు. జిల్లాలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు ఏ నియోజకవర్గంలో ఓటు హక్కు ఉంటే ఆ నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు వారు పనిచేస్తున్న నియోజకవర్గ కేంద్రంలోని ఫెసిలిటేషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి.



**997 మందికి హోం ఓటింగ్**

ఓటర్ల జాబితా ప్రకారం 85 ఏళ్ల వయస్సు పైబడిన వారు, వికలాంగులు, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసే పరిస్థితిలో లేని వారికి హోం ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించనున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 997 మందికి హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు మొబైల్ పోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో పిఒ, ఒపిఒ, మైక్రో అబ్జర్వర్, పోలీసు అధికారి, వీడియోగ్రాఫర్ ఉంటారు.

**ఫెసిలిటేషన్ కేంద్రాలు ఇలా..**

**కర్నూలు నియోజకవర్గం :** ఇందిరా గాంధీ మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎక్యాంప్, కర్నూలు.

**పాణ్యం నియోజకవర్గం :** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బిక్యాంప్, కర్నూలు.

**పత్తికొండ నియోజకవర్గం :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన, పత్తికొండ.

**కోడుమూరు నియోజకవర్గం :** ప్రభుత్వ టౌన్ మోడల్ హై స్కూల్, కర్నూలు.

**ఎమ్మిగనూరు నియోజకవర్గం :** ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరం, ఎమ్మిగనూరు.

**మంత్రాలయం నియోజకవర్గం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంత్రాలయం.

**ఆదోని నియోజకవర్గం :** నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్, ఆదోని.

**ఆలూరు నియోజకవర్గం :** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నెంబరు 2, అంబేద్కర్ సర్కిల్ దగ్గర, ఆలూరు.

**పోస్టల్ బ్యాలెట్ ఇలా వినియోగించుకోవాలి**

- 13-ఎ డిక్లరేషన్‌లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ నమోదు చేయాలి. డిక్లరేషన్‌లో ఓటరు తప్పక సంతకం చేయాలి. డిక్లరేషన్‌పై అటెస్టేషన్ తప్పనిసరిగా ఉండాలి.
- పోస్టల్ బ్యాలెట్‌పై అభ్యర్థి పేరుకు సంబంధించి ఇచ్చిన స్థలంలో టిక్ మార్క్ గాని, ఇంటూ మార్క్ గాని పెట్టాలి.
- పోస్టల్ బ్యాలెట్‌పై సంతకం చేయకూడదు. పేరు రాయకూడదు.
- ఓటు నమోదు చేసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్‌ను 13-బి కవర్‌లో పెట్టి అతికించాలి.
- 13-బి కవర్‌పై పోస్టల్ బ్యాలెట్ సీరియల్ నెంబర్ తప్పని సరిగా రాయాలి.
- 13-బి కవర్‌ను, డిక్లరేషన్ 13-సి కవర్‌లో పెట్టి సీల్ వేయాలి.
- 13-సి కవర్‌ను సంబంధిత బ్యాలెట్ బాక్స్‌లో వేయాలి.

# ముస్లింలకు అండగా ఉంటానని మాటిస్తున్నా

**- కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్**
**- టిడిపిలో చేరిన 11వ వార్డు వైసిపి కార్పొరేటర్ ఫరాజ్ ఆలీఖాన్**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

కర్నూలు నియోజకవర్గంలోని ముస్లింలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు తాను ముందుండి కృషి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని మాసుంబాషా దర్గా సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 11వ వార్డుకు చెందిన వైసిపి కార్పొరేటర్ ఫరాజ్ ఆలీఖాన్ టిడిపిలో చేరారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు ఫైజల్ ఆలీ ఖాన్, భారీగా మహిళలు, యువత సైతం టిడిపిలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా కేవలం నాపై నమ్మకంతో కార్పొరేటర్ ఫరాజ్ టిడిపిలో చేరారని తెలిపారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రజలకు పనులేమీ చేయలేని పరిస్థితిలో కార్పొరేటర్లు ఉన్నారని చెప్పారు. ఈ ఐదేళ్లలో తమ పార్టీ నుండి కార్పొరేటర్లు, కీలక నాయకులు ఎవ్వరూ పార్టీని విడిచి వెళ్లలేదన్నారు. వైసిపి నుండి తమ పార్టీలోకి కార్పొరేటర్లు, కీలక నాయకులు వచ్చేస్తున్నారన్నారు. ఐదేళ్లపాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వైసిపిని రాష్ట్రం నుండి తుడిచిపెట్టేయాలన్నారు. కర్నూలులో పదేళ్లుగా తాము అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామన్నారు. అధికారంలో ఉంటే అభివృద్ధి పనులు ఎక్కువ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని టిజి భరత్ ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే మసీదులను కూల్చేస్తామన్న తప్పుడు ప్రచారాన్ని టిజి భరత్ ఖండించారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తాము ఎప్పటికీ ముస్లింలకు కీడు చేయాలని ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం చేసే ఇలాంటి వ్యాఖ్యలు నమ్మొద్దని ఆయన ముస్లిములను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్‌బాషా, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, టిడిపి నాయకురాలు జమీలా బేగం, నౌషాద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**టిడిపిలో చేరిన బిర్లా గేట్ యువకులు**

కర్నూలు నగరంలోని బిర్లాగేటుకు చెందిన యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నాయకులు రంగారెడ్డి, బాలు ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో వారు టిడిపిలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో టిజి భరత్ విజయం సాధించేందుకు కృషి చేస్తామని యువత హామీ ఇచ్చారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో శివ, మహేష్, విజయ్, తదితరులు ఉన్నారు.

టిజి.భరత్‌ను, నాయకులను సన్మానిస్తున్న నాయకులు

# సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని గెలిపించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్**

**ప్రజాశక్తి - పాణ్యం**

పాణ్యం నియోజకవర్గం నుండి ఇండియా వేదిక తరఫున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శి రమేష్ కుమార్ ప్రజలను కోరారు. శనివారం పాణ్యం మండలం నెరవాడ, ఒద్దుగండ్ల, రసుల్లపేట, బలపనూరు గ్రామాలలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ టిడిపి, వైసిపిల పాలన చూశామని,నిరంతరం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, నిత్యం ప్రజలలో వుండే సిపిఎంకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం అంటే ఏమిటో చూపిస్తామన్నారు. ఈ నెల 13వ తేదీన జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సుత్తి కొడవలి గుర్తుపై ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ గుర్తు హస్తంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామచంద్రుడు, శ్రీనివాసులు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టి.రమేష్ కుమార్

# కూటమి కుతంత్రాలు 13 వరకే : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో టిడిపి, జనసేన, బిజెపి, ఇతర పార్టీల కుతంత్రాలు ఈ నెల 13వ తేదీ వరకేనని, రాష్ట్రంలో వైసిపి క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని నంద్యాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ తమీమ్, ఏపీపీఎస్సీ మెంబర్ నౌమాన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పడకండ్ల సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్, కోఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, నేరవాటి సత్యనారాయణ, ప్రతాప్ రెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, అడ్వకేట్ రామచంద్రారెడ్డి, జేపీ వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ రహేలమ్మ, బొబ్బిటీ దామోదర్ రెడ్డి, జెపి వినయ్, వెంకట్ రెడ్డి, సునీల్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, నెరవాటి రవి, రెహమాన్, రాఘవ, బాషా, నూర్, అబ్దుల్లా, రఫీ, అప్సర్, అన్వర్, శాలు, కరీముల్లా, బిలాల్, మబాషా, శెట్టి భాయ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో బట్టలు ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి

# రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంటాం

**- కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ**

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటుందని కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం కోడుమూరు నియోజకవర్గంలోని సిబెళ గల్ మండలం పోలకల్ పలు గ్రామాల్లో మురళీకృష్ణ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. టిడిపి, వైసిపి పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితమ న్నారు. ఈ మేనిఫెస్టోలను ప్రజలు నమ్మి మోసపోకుండా కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు కాంగ్రెస్ తప్పనిసరిగా చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణకు స్థానిక ప్రజలు పలు సమస్యలను విన్నవించుకున్నారు.

# వైసిపితోనే సంక్షేమ పథకాలు

**- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి**

**ప్రజాశక్తి- దేవనకొండ**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని మరోసారి గెలిపించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణి రెడ్డి, శశికళ కోరారు. శనివారం మండలంలోని కుంకనూరు, నల్లచెలిమల, కొట్టాల, తువ్వదొడ్డి, గుండ్లకొండ, గుడిమిరాళ్ల, నేలతలమర్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ప్రచార రథంపై మాట్లాడారు. వైసిపి పాలనలో సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. టిడిపి చెప్పే మాటలు నమ్మొద్దని, జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. గుండ్లకొండ గ్రామంలో 50 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేష్, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు మోహన్ రెడ్డి, దివాకర్ నాయుడు, మద్దిలేటి నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, హంపి రెడ్డి, సహదేవ, గఫూర్, రాజారెడ్డి, కుంకనూరు మహేశ్ రెడ్డి, రంగన్న, పరమేష్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రచార రథంపై మాట్లాడుతున్న విరుపాక్షి

# బీసీ మహిళను ఆశీర్వదించండి

**- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక**

**ప్రజాశక్తి - నందవరం**

ఎమ్మిగనూరు చరిత్రలో మొట్టమొదటిసారి బీసీ మహిళ అభ్యర్థిని, మీ ఇంటి ఆడపడుచునైన తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శనివారం మండలంలోని పొనకలదిన్నె, టి.సోమలగూడూరు గ్రామాల్లో నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గడిచిన 5 ఏళ్లలో నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. మరోసారి గెలిపిస్తే అంతకుమించి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ఆచరణ సాధ్యం కాదని, నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలందే పరిస్థితి లేదని తెలిపారు. గ్రామాల్లో తాగు, సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తనను నమ్మి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచి పావని, వైసిపి సీనియర్ నాయకులు విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, చాంద్ పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న బుట్టా రేణుక

# కాంగ్రెస్‌ను గెలిపించండి

**- కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడు శ్రీనివాస్ దొర**

**ప్రజాశక్తి - కౌతాళం**

ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి అధికారంలోకి తెస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అందిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ దొర సోదరుడు శ్రీనివాస్ దొర తెలిపారు. శనివారం కౌతాళంలో ప్రచారం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, అభ్యర్థి కుటుంబ సభ్యులు భాగ్యశ్రీ, రుక్మిణి మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైఎస్.షర్మిల ఆధ్వర్యంలో పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రత్యేక హోదాతో పాటు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, సిలిండర్లు ఉచితంగా అందిస్తామని తెలిపారు. రాముడు, హనుమంతు, గోపాల్, నాగరాజు, వీరేష్ పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

**దేవనకొండ :** కర్నూలు పార్లమెంట్, ఆలూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థులు పంచలింగాల నాగరాజు, వీరభద్ర గౌడ్‌కు మద్దతుగా టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. శనివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గద్దెరాళ్ల, పల్లెదొడ్డి, బుర్రకుంట, వెంకటాపురం, గ్రామాల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**ప్రజాశక్తి - ఆదోని**

ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం పట్టణంలోని ఖూనీమొహల్లా, అర్లయగుడి, కాగజ్ వాడి, ఖాజీపుర, సంతపేట, పూల బజార్, కోతి బసవన్న, మాట్కర్ గేరి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికుడైన తనకు ఒక అవకాశమిస్తే అందుబాటులో ఉండి ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. పురవాసులకు తాగునీటి ఎద్దడి రాకుండా మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మిస్తామని హామీఇచ్చారు. రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణము చేయిస్తామన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.గోపాల్, సిపిఐ రాష్ట్ర నాయకులు అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావిరాజు, కుమారస్వామి, ముస్లిం, మైనారిటీ నాయకులు బాష, యువకులు ఉన్నారు.

**కాంగ్రెస్‌లోకి ముస్లిం, మైనారిటీ యువకులు**

పట్టణంలోని ఖూనీమొహల్లా వైసిపికి చెందిన ముస్లిం, మైనారిటీ యువకులు కాంగ్రెస్‌లో చేరారు. హైదర్ అలీ, ఖాదర్ వలీ, షేక్షావలీ, నూర్ మహ్మద్, తాహేర్, వలీ బాష, ఫయాజ్‌కు ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముస్లింలు మాట్లాడుతూ... ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ప్రచారంలో సిపిఎం, సిపిఐ నాయకులు

# వైసిపిని సాగనంపేందుకు సిద్ధంగా ప్రజలు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి**

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఇంటికి సాగనంపేందుకు ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో 10 ఏళ్ల మోదీ పాలన చూశారని, రాష్ట్రంలో గతంలో ఐదేళ్ల చంద్రబాబు పాలన చూశారని, ప్రస్తుతం ఐదేళ్లుగా జగన్ పాలన చూశారన్నారు. వీరి పాలన చూసిన తర్వాత ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా, ఎంపీ అభ్యర్థిగా లక్ష్మీ నరసింహ యాదవ్ గెలవడం తథ్యమన్నారు. అనంతరం ఉయ్యాలవాడ, మాయలూరు గ్రామాలతోపాటు ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష, డిసిసి కార్యదర్శి మహబూబ్ బాషా, గంధం మల్లేశ్వర రెడ్డి, వెస్లీ, లక్ష్మీ నరసింహుడు, శ్రీనివాసులు, హుసేన్, హుస్సేన్ పీర్, నాగార్జున, భాస్కర్, ఆరిఫ్, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

## వైసిపి సీనియర్ నాయకుడు మృతి

**ప్రజాశక్తి - పగిడ్యాల :** మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు వనమూల వెంకటేశ్వర్లు (80) అనారోగ్యంతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మతి చెందారు. వనమూల వెంకటేశ్వర్లు వీధి నాటకాలలో ఎన్నో పాత్రలు పోషించారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, వైసిపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి బీరవోలు గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, దంతుల వెంకటేశ్వర్లు, మద్దిలేటి రెడ్డి, వెంకటేశ్వర్లు నివాళులర్పించారు.

## టిడిపి అభ్యర్థులను గెలిపించండి

**ప్రజాశక్తి - గడివేముల :** టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గడివేములలో శనివారం పార్టీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారామరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషాలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13 తేదీన జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ ప్రాసెసింగ్ సొసైటీ కీలకం

**ప్రజాశక్తి - పాణ్యం :** టెక్నాలజీ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సిగ్నల్స్ ప్రాసెసింగ్ సొసైటీ కీలక పాత్ర వహిస్తుందని హైదరాబాదు ఐ ఈఈఈ సిగ్నల్స్ ప్రాసెసింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పద్మశ్రీ అన్నారు. శనివారం మండలంలోని ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా ప్రాసెసింగ్ సొసైటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆన్‌లైన్‌లో విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. అనంతరం సొసైటీ అనుమతి పత్రాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డాక్టర్ మల్లికార్జున, హెచ్ఓడి డాక్టర్ నరసింహులు, ఐఈఎస్ హైదరాబాద్ కోశాధికారి డాక్టర్ సోఫియా ప్రియదర్శిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ టి సుధాకర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిప్పు సుల్తాన్ చరిత్ర భావితరాలకు ఆదర్శం

**ప్రజాశక్తి - నంద్యాల :** ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు టిప్పు సుల్తాన్ చరిత్ర భావితరాలకు ఆదర్శమని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రావినూతల దుర్గా ప్రసాద్ అన్నారు. టిప్పు సుల్తాన్ వర్ధంతి సందర్భంగా రావినూతల దుర్గా ప్రసాద్ కార్యాలయంలో శనివారం ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన 'మైసూరు పులి టిప్పు సుల్తాన్' బీవికే పుర్ణానందం ఆంగ్లానువాదం 'టైగర్ ఆఫ్ మైసూర్ పిలువు సుల్తాన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో మురసం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మహమ్మద్ అబులైస్, మురసం జిల్లా అధ్యక్షులు ఎంఎండి.రఫీ, జాన్ జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా, యుఎఫ్టి కన్వీనర్ అబ్దుల్ అలీం, ఖిద్మత్ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్, డా.పురాన్ నదీమ్, ఫుట్ వేర్ యూనూస్, సెల్ మహబూబ్ బాషా, మెడికల్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి జనసేనలో చేరిక

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంకు చెందిన వైసిపి కార్యకర్తలు బండి మాబాష, అల్లిసాబ్ గారి శరబుద్దీన్, గురకల భాష లతో పాటు దాదాపు 20 కుటుంబాల వారు వైసిపిని వీడి జనసేన పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఎస్.లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ రెడ్డి, ఇరిగేల సుధాకర్ రెడ్డి, నాయకులు అర్జీ గారి శంకర్, సనా దస్తగిరి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అబద్ధాలను నమ్మొద్దు : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

**ప్రజాశక్తి - పాములపాడు**

చంద్రబాబు నాయుడు గతంలో అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రిగా కొనసాగారని, మళ్లీ ఇప్పుడు చెబుతున్న కొత్త అబద్దాలను నమ్మొద్దని, మీ కుటుంబాలలో మంచి జరిగింటేనే వైసిపికి ఓటు వేయాలని వైసిపి రాష్ట్ర యువజన అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం పాములపాడు మండలంలోని ఇస్కాల, లింగాల, చెలిమిళ్ల, మిట్టకందాల, రుద్రవరం, కోల్స్ ఆనందపురం, జూటూరు, తుమ్మలూరు గ్రామాలలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ జగనన్న ప్రభుత్వాన్ని దీవిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, వైసీపీ నియోజకవర్గ యువ నాయకులు చంద్రమౌళి, మండల అధ్యక్షుడు జి రామలింగేశ్వర్ రెడ్డి, నాయకులు విజయసింహారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ రావు, వైస్ ప్రెసిడెంట్ మాలిక్ భాష, నాయకులు చౌడయ్య, ప్రతాపరెడ్డి, ఎల్విస్ రమణారెడ్డి, చలమారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బంగారు బాష, అంబయ్య, ప్రభాకర్, జమ్ములయ్య, చెలిమిల్ల సర్పంచ్ చంద్రారెడ్డి, డైరెక్టర్ గోపాలు, ఎంపీటీసీ సురేష్, మిట్టకందాల సర్పంచి చింతల నారాయణ, రుద్రవరం సర్పంచి రామస్వామి, జూటూరు సర్పంచి నాయని సావిత్రమ్మ, వైస్ ఎంపిపి వరలక్ష్మి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద రావు, నాయకులు ఉపేంద్ర మద్దిలేటి, రామకృష్ణారెడ్డి, బత్తిని చరణ్, మార్పుల్లయ్య, బాలు నాయక్, బాలేశ్వర్ రెడ్డి, కమలాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

## వైసిపితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి

**- మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు దేసు వెంకటరామ్ రెడ్డి**

**ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ :** వైసిపి విజయంతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు దేసు వెంకటరామ్ రెడ్డి, వైసిపి యువ నాయకులు దీప్‌కాంత్ రెడ్డి, సర్పంచి సంధ్య, ఉప సర్పంచి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం బండి ఆత్మకూరు గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డికి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సలహా మండలి అధ్యక్షుడు కృష్ణ మల్లారెడ్డి, నందిపాటి రామచంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ ఆవుటాల సుబ్బారెడ్డి, సీమ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **సంతజూటూరులో.. :** శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి విజయం కోసం ఆయన కోడలు శిల్పా కార్తీక్ రెడ్డి, భార్య శిల్పా మాన్వితారెడ్డి సంతజూటూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. శిల్పా చక్రపాణి రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు కొంగీన శివశంకర్, భూమా రఘునాథరెడ్డి, డి మౌలాలి, ఎంపిటిసి చైతన్య, బారెడ్డి శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

సంత జూటూరులో ప్రచారం నిర్వహిస్తున్న మాన్విత రెడ్డి

## సరిహద్దు చెక్‌పోస్టుల్లో ప్రత్యేక నిఘా

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ :** ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్ట్ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణ శివారు ప్రాంతాలలోని చెరువు కట్ట, తమ్మరాజుపల్లె వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ టీంలకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఓటర్లను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లే వాహనాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సీజ్ చేయాలన్నారు. రూ.50 వేలకు మించి నగదు, పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

## 7న మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడిఒ

**ప్రజాశక్తి - రుద్రవరం**

ఈ నెల 7న రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను అనుసరించి ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన 7వ తేదీ ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## రుణం కింద పింఛన్ సొమ్ము జమ

**- ఎంపిడిఒ జోక్యం చేసుకుని వృద్ధురాలికి ఇప్పించిన వైనం**

**ప్రజాశక్తి - పగిడ్యాల**

ప్రభుత్వ అధికారులు బ్యాంకుల్లో జమ చేసిన పింఛన్ సొమ్మును రుణం జమ చేసుకున్నామని బ్యాంకు అధికారులు చెప్పిన ఘటన పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. బీరవోలు గ్రామానికి చెందిన వృద్ధురాలు ఎ.రమణమ్మ పింఛన్ (ఐడి 113777536) సొమ్ము రూ. 3 వేలు పగిడ్యాలలోని కెనరా బ్యాంక్‌లో అధికారులు జమ చేశారు. శనివారం పింఛన్ తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లిన రమణమ్మకు బ్యాంకులో రుణం ఉందని, ఆ రుణం కింద పింఛన్ రూ.3 వేలు జమ చేస్తున్నామని బ్యాంకు సిబ్బంది చెప్పి రశీదు ఇచ్చి ఆమెను పంపించేశారు. దీంతో రమణమ్మ ఏం చేయాలో దిక్కుతోచక స్థానిక ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి ఎంపిడిఒ కవిరాజును కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణమే స్పందించిన ఎంపీడీవో కవిరాజు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వృద్ధాప్య పింఛను బ్యాంకు రుణాలలో జమ చేసుకోరాదని ఉన్నతాధికారులు ఎంపీడీవోకు చెప్పారు. దీంతో ఎంపిడిఒ జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌ను బ్యాంకు వద్దకు పంపించి పింఛన్లు బ్యాంకు రుణంలో జమ చేసుకోకూడదని లబ్ధిదారులకు ఇచ్చేయాలని బ్యాంక్ వారికి జూనియర్ అసిస్టెంట్ సూచించారు. దీంతో బ్యాంకు వారు రమణమ్మకు పింఛన్ తక్షణమే ఇచ్చారు. ఎంపీడీవో చొరవతో పింఛన్ ఇప్పించినందుకు రమణమ్మ సంతోషం వ్యక్తం చేసింది.


**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **DR. BYREDDY SHABARI,** S/o. P. Siva Charan Reddy, resident of D.No. 1-54-2, Patha Muchumarrri Village, Pagidyal Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518411

Name of Political Party : **TELUGU DESAM**
Name of Election : **House of the people**
Name of the Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **DR. BYREDDY SHABARI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of the Court | Case No. & Dated | Status of Case(s) | Sections of the concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | **Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool** | **Crime No. 40/2021** | **Pending for appear-ance** | **147, 323, 506, r/w 149 IPC, 3(1) (r), 3(1) (s), 3(2) (va) SC ST POA ACT** |
| 2. | **Kothapalli Police Station, Kothapalli Mandal Nandyal District** | **Crime No.251/2020** | **Bound over case** | **Bound over Under Section 151 Cr.P.C for period six months** |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) or order(s) | Description of offense(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/ BYREDDY SHABARI**
**Contesting Candidate**
**17-Nandyal Parliamentary Constituency**

## కాంగ్రెస్‌కు ఓటేయాలి

**- కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు**

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

మతోన్మాద బిజెపికి సహకరిస్తున్న వైసిపి, టిడిపిని ఓడించేందుకు ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు కోరారు. శనివారం పెద్దకడబూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ రాజుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేదని, రాష్ట్ర ప్రయోజనాలను వైసిపి ప్రభుత్వం మతోన్మాద బిజెపికి తాకట్టు పెటిందని విమర్శించారు. టిడిపి అందుకు సహకరిస్తుందని తెలిపారు. వారికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ కృష్ణ రాజు, సిపిఎం నాయకులు తిక్కన్న, రాముడు, పరమేష్, కాంగ్రెస్ నాయకులు ఆనందరాజు, నాగరాజు, లక్ష్మన్న, సిపిఐ నాయకులు వీరేష్, అంజినయ్య పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## జోరు పెంచిన టిడిపి

**ప్రజాశక్తి - చిప్పగిరి**

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ మండలంలోని గ్రామాల్లో టిడిపి నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. శనివారం మండల క్లస్టర్, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, కన్వీనర్ లాయర్ షేక్షావలీ, సర్పంచులు పురుషోత్తం, సావిత్రమ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కుందనగుర్తి, బెల్డోన, సంగాల గ్రామాల్లో టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ తమ్ముని కుమారుడు మల్లికార్జున గౌడ్ ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. యువ నాయకులు మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ఐదేళ్ల పాలనలో నవరత్నాలు అంటూ నవమోసాలు చేసిందని విమర్శించారు. గ్రామంలోనూ సరైన రోడ్డు, తాగునీరు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రాకుండా ఉండాలంటే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్‌ను, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజును గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపిటిసి రజిని, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, టిడిపి సీనియర్ నాయకులు అంపయ్య, తిమ్మయ్య, పాముల సన్నప్ప, మాజీ కన్వీనర్ భీమప్ప, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్, పోతురాజు రాముడు, సంగాల భాస్కర్, శివలింగ, నాగరాజు, సోమశేఖర్ నాయుడు, కర్రి గోవిందు, పులికొండ, బోగేష్, జనార్ధన స్వామి, నాగిరెడ్డి, దుబ్బ నెట్టప్ప, ఓబయ్య, పోతన్న, జయన్న పాల్గొన్నారు.

**వైసిపి నుంచి టిడిపిలో చేరిక**

బెల్డోనలో టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ తమ్ముని కుమారుడు మల్లికార్జున గౌడ్ సమక్షంలో బెల్డోన బ్రదర్స్, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, మాజీ కన్వీనర్ భీమప్ప, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు సతీష్, సాగునీటి సంఘం మాజీ డైరెక్టర్ శీను ఆధ్వర్యంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వారికి మల్లికార్జున గౌడ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, కన్వీనర్ లాయర్ షేక్షావలీ, పాముల సన్నప్ప, రవి యాదవ్, గోవిందు, ఉప సర్పంచి ముద్దప్ప, గోపాల్, హనుమన్న పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న మల్లికార్జున గౌడ్

## జగన్ పాలనకు చరమ గీతం పాడాలి

**- టిడిపి నాయకులు సురేష్ నాయుడు**

**ప్రజాశక్తి - కౌతాళం**

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన జగన్ పాలనకు చరమ గీతం పాడాలని టిడిపి నాయకులు సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్ కోరారు. శనివారం చూడి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. మంత్రాలయం అభివృద్ధి కోసం టిడిపి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**టిడిపిలో చేరిక**

చూడి గ్రామంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన సన్నప్ప, సురేష్, పూజారి, లచ్చప్ప, హుసేని సహకారంతో 20 కుటుంబాలు హరిజన రాము, ఈరమ్మ, ఉలిగేశ్, చిట్టెమ్మ, మారెప్ప, రంగస్వామి, ముత్తమ్మ, ఎలీషా, దేవరాజు, హెచ్.మారెమ్మ, నాగమ్మ, సుందర్, జాన్, సోనిమమ్మ, నిర్మలమ్మ, మహేష్‌కు సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, చిన్న సిద్ధయ్య, వెంకటపతి రాజులు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి పాలన నచ్చక టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. నాయకులు హనుమంతు, రావి ధని, రామాంజిని, కురువ వీరేష్, రాజానందు, మూకన్న పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న నాయకులు

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY**
S/o Kambaiah (Late) H.No.2-322,
Cherlopalli (Village) Owk Mandal,
Nandyal District, Andhra Pradesh
Political Party : **INDEPENDENT**
Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of the Constituency : **17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY**

**I, KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

| SL. No. | Case No and Dated | Status of the Case(s) | Status of the Case(s | Sections of the concerned and No brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Crime No./FIR No. 20/2016, of Owk Police Station, Nandyal District in CC No. 100/2016 | Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle | For arguments | U/sec 420 r/w 34 of IPC (The candidate and others falsely implicated as Accused in the above case for nonpayment of royalty for doing mining) |

Sd/ KOMMUSANI PEDDA KAMBAGIRI SWAMY
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

## వైసిపిలోకి గడ్డం లక్ష్మినారాయణ రెడ్డి

**- ఆహ్వానించిన బుట్టా రేణుక**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గడ్డం లక్ష్మినారాయణ రెడ్డి టిడిపిని వీడి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో శనివారం వైసిపిలో చేరారు. గడ్డం నారాయణరెడ్డికి బుట్టా రేణుక కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో తోడ్పడ్డాయని తెలిపారు. వైసిపి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. బుట్టా శివ నీలకంఠ, వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, హాలహర్వి సీనియర్ నాయకులు కెఆర్.రామకోటేశ్వర్ రెడ్డి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**వైసిపితోనే పేదల అభివృద్ధి : బుట్టా సాహితి**

రాష్ట్రంలో వైసిపితోనే పేదలకు సంక్షేమం, అభివద్ధి సాధ్యమని వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితీ తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప ఆధ్వర్యంలో వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న బుట్టా రేణుక

## రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకుందాం

**- టిడిపి యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్**

**ప్రజాశక్తి - ఆలూరు**

వైసిపి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని టిడిపి యువ నాయకులు గిరి మల్లేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు మనేకుర్తి రాజశేఖర్, మండల కన్వీనర్ అశోక్ తెలిపారు. శనివారం మండలంలోని మొలగవల్లి, ఎం.కొట్టాల, కె.కొట్టాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు అంధాకారం కాంకుడా కాపాడుకోవాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. సర్పంచి మోహన్ రాజు, బంగారు, రామకృష్ణ, వెంకటేశులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## జగన్‌తోనే అభివృద్ధి : వైసిపి

**ప్రజాశక్తి - కోసిగి**

పేదల కోసం అవినీతి లేని పాలన అందిస్తున్న వైసిపికి ఓటు వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వందగల్లు, నేలకోసిగి, ముగలదొడ్డి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో మంచి చేశామని భావిస్తేనే ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్ కోరుతున్నారని తెలిపారు. అంత ధైర్యంగా చంద్రబాబు ఓట్లు అడగగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ పాలన, చంద్రబాబు పాలన వ్యత్యాసాలను వివరిస్తూ, మోసకారి చంద్రబాబు మాటలు నమ్మవద్దని ఓటర్లకు సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు.

ANNEXURE-27
FORMAT C-1
Declaration about Criminal Cases
As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate : **KUNUKUNTLA RAMUDU**
S/o Kunukuntla Nadipenna,
H.No. 6-115/8, CCR Colony,
Owk (Village & Mandal)
Political Party : **INDEPENDENT**
Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**
Name of the Constituency : **17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY**

**I, KUNUKUNTLA RAMUDU** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

| SL. No. | Case No and Dated | Status of the Case(s) | Status of the Case(s | Sections of the concerned and No brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Crime No/ FIR No.164/2019 of Owk Police Station, Nandyal District in PRC No. 21/2021 | Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle | For committal | U/secs. 302, 201, 419, 468, 471, 420, 120b r/w 34 of IPC. (Murder screening of evidence punishment for cheating by personation, forgery for the purpose of cheating, using as genuine a forged document and electronic device, cheating for punishment, conspiracy) |
| 2 | Crime No. /FIR No. 24/2019 in CC.No. 353/2019 of Owk Police Station Nandyal District. | Hon'ble Judicial First Class Magistrate, Banaganapalle | Trail | U/secs. 143, 353, 427 r/w 149 of IPC. (Punishment for Unlawful assembly, assault or criminal force to deter public servant from discharge of his duty, Mischief causing damage to the amount of fifty rupees.) |

Sd/ KUNUKUNTLA RAMUDU
17-NANDYAL PARLIAMENTARY CONSTITUENCY

## బాబు అధికారంలోకి వస్తే వర్షాలు రావు

**- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి**

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

టిడిపి అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు రావని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం రంగాపురం, చిన్నకడబూరు, మేకడోణ, నౌలేకల్, ముచ్చిగిరి, గవిగట్టు, పీకల బెట్ట, బాపులదొడ్డి, పులికనుమ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి, మాట్లాడారు. అధికారం కోసం టిడిపి నేత చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు ఎవరూ నమ్మి మోసపోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి చేతకాక బిజెపి, జనసేనను కలుపుకొని వస్తున్నారని విమర్శించారు. ఎంతమంది ఎన్ని కూటములు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు ఓడించలేరని తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తనపై చేస్తున్న చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. మాధవరం రామిరెడ్డి కుటుంబానికి జిల్లాలో ఎంతో ప్రతిష్ట ఉన్న కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ పదవి ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని తెలిపారు. నియోజకవర్గంలో బీసీలందరూ తమ వెంటే ఉన్నారని, తన విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, నరేష్, జడ్‌పిటిసి రాజేశ్వరి, చిన్నకడబూరు సర్పంచి అనసూయమ్మ, నాయకులు జాము మూకయ్య, నాగరాజు, మాధవరెడ్డి, లక్ష్మన్న, నారాయణ, షేర్ ఖాన్ పటేల్, రవి చంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హనుమంతు, నాగప్ప, గాదిరెడ్డి, మూకిరెడ్డి, అయ్యప్ప, మహాదేవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

# పోటాపోటీ ప్రచారాలు

**ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి**

సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. సోమవారం సాయంత్రానికి బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితా వెలువడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 278 మంది ఎన్నికల బరిలో నిలిచారు. రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది, 14 అసెంబ్లీ స్థానాలకు 228 మంది పోటీ పడుతున్నారు. అత్యధికంగా నంద్యాల పార్లమెంటుకు 31 మంది పోటీ పడుతుండగా అత్యల్పంగా మంత్రాలయం అసెంబ్లీకి ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. కర్నూలు జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 107 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్‌కు 19 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 88 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఇండియా వేదిక అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆరు స్థానాల్లో కాంగ్రెస్ తరపున, ఒక స్థానంలో సిపిఐ తరపున ఇండియా వేదిక అభ్యర్థులు పోటీ పడుతున్నారు. నంద్యాల జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో 171 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ స్థానానికి 31 మంది పోటీ పడుతుండగా, ఏడు అసెంబ్లీ స్థానాలకు 140 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇండియా వేదిక తరపున ఆరు స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సిపిఎం అభ్యర్థులు బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి 19 మంది, కర్నూలు అసెంబ్లీకి 25 మంది, పాణ్యం అసెంబ్లీకి 14 మంది, కోడుమూరు అసెంబ్లీకి 14, ఎమ్మిగనూరు అసెంబ్లీకి 10, మంత్రాలయం అసెంబ్లీకి 8, ఆదోని అసెంబ్లీకి 10, ఆలూరు అసెంబ్లీకి 12, పత్తికొండ అసెంబ్లీకి 9 మంది బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంటు స్థానానికి 31 మంది, నంద్యాల అసెంబ్లీ 28, ఆళ్లగడ్డ అసెంబ్లీకి 18, డోన్ అసెంబ్లీకి 16, బనగానపల్లె అసెంబ్లీకి 28, నందికొట్కూరు అసెంబ్లీకి 18, శ్రీశైలం అసెంబ్లీకి 18 మంది పోటీలో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించే గెలపుగుర్రాలు ఎవరనే ఉత్కంఠ నెలకొంది. పలు ప్రాంతాల్లో వీటిపై బెట్టింగులు కూడా కాస్తున్నారు.

**జోరుగా సిపిఎం ప్రచారం :** పాణ్యం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ ప్రచారం జోరుగా సాగుతోంది. కల్లూరు అర్బన్‌లోని వార్డులతో పాటు కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కల్లూరు అర్బన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలని ప్రచారంలో డిమాండ్ చేస్తున్నారు. 2, 3 విడతల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 20 వేల మంది ఉన్నారు. వారికి వసతులు కల్పించాలని, డబ్బులు కట్టిన టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం వై.జంక్షన్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు వరకు ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతున్నారు. హంద్రీ, వక్కెర వాగు, సుద్దవాగు నీరు వర్షం వస్తే ఇళ్లలోకి వస్తున్నాయి. వాటికి కరకట్టలు నిర్మించాలని, హంద్రీకి ఇరువైపులా రోడ్లు నిర్మిస్తే ట్రాఫిక్ మళ్లించడానికి ఉపయోగపడుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో ఫార్మా, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెబుతున్నారు. హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించాలని, హంద్రీనీవాను వెడల్పు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, సోలార్ ప్లాంట్, ఎపిఐఐసి కోసం భూములిచ్చిన వారికి నష్టపరిహారం రాలేదు. ఆ పరిహారం కోసం కృషి చేస్తామని చెబుతున్నారు.

ఇంటింటి ప్రచారంలో పెన్షన్ దారుతో మాట్లాడుతున్న సతీష్

## టిడిపికి ఓటు ద్వారా బుద్ధిచెప్పాలి

**ఇంటింటి ప్రచారంలో ఆదిమూలపు సతీష్**

**ప్రజాశక్తి-కర్నూలు క్రైం**

వాలంటీర్ వ్యవస్థపై, పెన్షన్ దారులపై కుట్రలు చేసే చంద్రబాబుకు , టిడిపికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ ఓటర్లను కోరారు. కోడుమూరులో వైసిపి ఇంటింటి ప్రచారంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు జగనన్న ప్రభుత్వం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడ్డారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలు వారు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.. చంద్రబాబు , వారి కూటమి నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా వారికి డిపాజిట్లు కూడా రావన్నారు. చంద్రబాబు వాలంటీర్ వ్యవస్థ పైన , పెన్షన్ పొందుతున్న వికలాంగులు, వృద్ధులపై కుట్రపూరితంగా వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారని, చంద్రబాబుకు తగిన బుద్ధి ఓటు ద్వారా చెప్పాలని ప్రజలను కోరారు. ఈనెల 13న ఎన్నికల్లో ఒకటి ఎంపీ అభ్యర్థి బివై రామయ్య, మరొకటి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సిల్వర్ జూబ్లీలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాల వెబ్‌సైట్‌లో నేరుగా విద్యార్థులు డిగ్రీ కోర్సుల ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఇంతియాజ్‌కు మద్దతు తెలుపుతున్న జైభీమ్ సంఘం నాయకులు

## ఇంతియాజ్‌కు ' నగర జై భీమ్ ' పూర్తి మద్దతు

**ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్**

కర్నూలు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో 15వ వార్డు మధు, శ్రీరామ నగర్ సురేష్, వారి మిత్ర బృందం సుమారు 200 మందితో కర్నూలు నియోజక వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి. ఇంతియాజ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అహ్మద్ అలీ ఖాన్ సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి నాయకులు వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ ఐదేళ్లలో గవర్నమెంట్ పాఠశాలల్లోనీ విద్యార్థులకు కూడా విలువలతో కూడిన విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందన్నారు. విదేశీ విద్యను కూడా ప్రవేశ పెట్టారన్నారు. స్త్రీలకు ఆసరా, సున్న వడ్డీ, మరెన్నో పథకాలతో చెల్లమ్మలకు అండగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వేయించి మరోసారి మన జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు.

# రాయల్టీ చెక్‌పోస్ట్ ఎత్తివేతపై మాట తప్పిన కాటసాని



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

**- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి**

**ప్రజాశక్తి - కొలిమిగుండ్ల**

రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని మాట తప్పిన అసమర్థ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం కొలిమిగుండ్ల మండలం బందర్లపల్లె, తుమ్మల పెంట, గొర్విమాని పల్లె, పెట్నీకోట గ్రామాలలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బిసి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు రాయల్టీ చెక్ పోస్ట్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారుని, రాయల్టీ రేటును పెంచారన్నారు. ట్రాక్టర్ యజమానులకు హెవీ లోడ్ పేరుతో వైసిపి ప్రభుత్వం దోచుకుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బంధర్లపల్లికి శాశ్వతంగా నీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు. బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. తుమ్మలపెంటలో స్థానిక నాయకులు అడిగిన విధంగా మరుగుదొడ్లు, బ్రిడ్జి, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. టిడిపి సీనియర్ ఐవి పక్కిరా రెడ్డి, మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, నాయకులు పులి ప్రకాష్ రెడ్డి, నంద్యాల రమేష్ రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు హుస్సేన్‌రెడ్డి, యాతం సత్యం రెడ్డి, అబ్దుల్ ఖాదర్, నారాయణరెడ్డి, యువత కార్యదర్శి నంద్యాల ప్రసాద్ శివరామిరెడ్డి పాల్గొన్నారు

**టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం : బిసి**

**బనగానపల్లె :** రాష్ట్రంలో టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన గైని ఓబులేషు, గైని చిన్నయ్య, మర్రిబోయిన నరసింహుడు, ముక్కల వెంకట నారాయణ, గైని వెంకటరాముడు, గైని నవీన్, బత్తుల పక్కిరా, మకం వెంకట సుబ్బయ్య, షేక్షావలి, అర్జున్, బోయ రాము, చాకలి వెంకట సుబ్బయ్య తదితర 12 కుటుంబాలు వైసిపిని వీడి బిసి జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి బిసి జనార్ధన్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే కోరుమానుపల్లి గ్రామానికి చెందిన నాగప్ప, పక్కిర్ బాషా, నాగేంద్ర, తలారి రాఘవ తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిసి పాలనలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరిన వారు కృషి చేసి టిడిపికి ఓట్లు వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమం, గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టిడిపి పాలనలోనే మహిళల అభివృద్ధి : బిసి ఇందిరా రెడ్డి**

టిడిపి పాలనలోనే మహిళల అభివద్ధి సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె మండలం లోని రాళ్ళ కొత్తూరు, అవుకు మండలంలోని గోకులదిన్నె, వేములపాడులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, వేములపాడు సర్పంచ్ బి సుబ్బ లక్ష్మమ్మ, నాయకులు బి.గుర్రప్ప, పసుపల శ్రీనివాసులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలోనే పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం

**కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి భరత్**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తమ ప్రభుత్వంలో తప్పకుండా పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో ఎపిపెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి ఆధ్వర్యంలో చంద్రబాబు గెలుపు.. పెన్షనర్ల పిలుపు కార్యక్రమం నిర్వహించారు. టి.జి భరత్‌తో , ఎంపీ డాక్టర్ సంజీవ కుమార్, ఎమ్మెల్సీ బిటి నాయుడు, గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు గెలుపు.. పెన్షనర్ల పిలుపు కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే అందరూ టిడిపిని గెలిపించుకోవాలని అన్నారు. అన్ని రంగాల ప్రజలు ఈ ఐదేళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తమ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇక కర్నూలులో తన పనితీరు ఇంతవరకు ప్రజలు చూడలేదన్నారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నగరాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో తమపై సృష్టించే లేనిపోని తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్నట్లు టిజి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియన్ పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూర్ణ చంద్రరావు, ఎపిసెక్రటేరియేట్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు గురువయ్య, మెడికల్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు విస్డం చౌదరి, కర్నూలు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షుడు క్రిష్టఫర్, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్‌యార్డులో సమస్యలు పరిష్కరిస్తా : ప్రచారంలో టిజి భరత్**

కరపత్రాలను విడుదల చేస్తున్న పెన్షనర్లు, బిటి.నాయుడు, సంజీవ్‌కుమార్, టిజి.భరత్

వ్యవసాయ మార్కెట్‌యార్డులో పేరుకుపోయిన సమస్యలను తాను గెలిచాక పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని కొత్త బస్టాండు సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో టిజి భరత్ ప్రచారం నిర్వహించారు. హోల్‌సేల్ రిటైల్ దుకాణదారులు, కూరగాయల వ్యాపారులు, మార్కెట్‌కు వచ్చిన ప్రజలతో టిజి భరత్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఎన్నికల్లో తప్పకుండా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కర్నూలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో పాటు కర్నూలు కోసం తాను ప్రత్యేకంగా 6 గ్యారెంటీలు తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వెంకటరమణ కాలనీలోని పార్కులో వాకర్స్‌తో ఆయన మాట్లాడారు. టీ కొట్టులో పెద్దలు, యువకులతో మాట్లాడి తనను గెలిపిస్తే కర్నూలును అభివృద్ధి చేస్తానని వివరించారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ, జనసేన నేతలు పాల్గొన్నారు.